


# మనమన్న మాతల్లి

★

రచన: శ్రీ పి. జి. కె. మూర్తి.

ఎ. యన్నమ్మా! ఎ. యన్నమ్మా!!

రేడియో సన్నగా పెట్టుకుని నవలా పఠనం చేస్తున్న ఎ. యన్. ఎం. వందన ప్రశాంతతకు భంగంగా తలుపుల చప్పుడు వినపించేసరికి చటుక్కున లేచివెళ్ళి హాల్లో లైటువేసి తలుపుతీసింది.

"ఎ. యన్నమ్మా! నువ్వు యింటనే వున్నావు! లేవే మోనని ప్రాణాలు చేత్తో పట్టుకుని అరుస్తుండామ."

కటకటాల కవతలనుండి ముసలమ్మ గొంతు ఆతృత నింపుకుంటూ పలికింది.

వందన వాళ్ళను గుర్తుపట్టింది. ముసలమ్మ రాములమ్మ మరో అమ్మాయి కాసులమ్మ గబగబా వెళ్ళి తలుపులు తెరిచి అంత రాత్రివేళ ఆ పేటలో జనం తనకోసం ఎందుకు వస్తారో తెలిసినా సాధారణంగా అడిగింది

ఏమిటి రాములమ్మా! ఇంత రాత్రి వచ్చావు?

నా బిడ్డ చిన్ని కనలేక సతమతం అయిపోతోంది ఎ. యన్నమ్మా! దాని ప్రాణాలకేం ప్రమాద మవుద్దోనని అగత్తుకొచ్చాం నీ కాడకి. అదృష్టం కొద్దీ నువ్వేడకీ ఎళ్ళలేదు. రామ్మా నా బిడ్డను బతికించు–దాని కానుపు నీ చేతిమీదగా చల్లగా చేయించమ్మా!" దీనంగా కళ్ళ నీళ్ళు తుడుచుకుంటూ అంది రాములమ్మ.

వందన బరువుగా నిట్టూర్చింది. మరోసారయితే వందన వూపిరి పీల్చుకుండానే పరుగులాంటి నడకతో వెళ్ళి తన ధర్మాన్ని నిర్వర్తించేది. కాని...కాని...నిల బడిన చోటునుండి అడుగు కదల్చలేక పోయింది. ముసలి రాములమ్మ కూతురు చిన్ని తనకు బాగా తెలును. శివయ్య భార్య, ఆమెకు తను కాన్పు చేయించాలి! కాని శివయ్య? మనసులో శివయ్య పేరు కదలగానే ముఖం చేవురించింది. అసహ్యం అణువణువునా గగుర్పొడిచింది. త్రుటి కాలంలో కళ్ళల్లో పది రోజుల క్రితం జరిగిన సంఘటన కదిలింది.

* * *

ఆ రోజు సాయంత్రం–

కుంభవృష్టి కురిసేందుకన్నట్టు ఆకాశం సంసిద్ధమవు తోంది తన చుట్టూ కారుమబ్బులను నింపుకుంటూ. వీస్తున్న గాలి రానున్న వర్షాన్ని సూచిస్తూ శరీరాన్ని వణికిస్తోంది. పొలాల గట్లనున్న చెట్లు గాలితో కలిసి శివ తాండవం చేస్తున్నాయి.

కనుచూపు దూరంలో తెల్లగా కనిపిస్తున్న వర్ష చ్ఛాయలు చూసి వందన భయకంపితురాలయిపోయింది. వూపిరి బరువుగా సాగుతోంది. గుండె వేగంగా కొట్టుకో సాగింది. అంతకన్నా వేగంగా అడుగులు వేస్తోంది పొలాల నడుమనున్న కాలిబాటలో వందన.

ప్రక్క పల్లెలో ఒకామెకు కాన్పు చేయించడానికి వెళ్ళిన వందన అనుకున్న దానికన్న ఎక్కువ ఆలస్యం కావడంవల్ల వాళ్ళ మగవాళ్ళు యింతవరకూ వచ్చి తను వెళ్ళిపొమ్మన్నమీదట వెనక్కి వెళ్ళిపోయారు. ఇంత లోనే ప్రళయం వస్తుందని కూడా తనూహించలేక పోయిన వందన నరాలు భయోత్పాదంతో బిగుసుకు పోతుంటే ధైర్యాన్ని కూడగట్టుకుని వేగంగా వూరివైపు నడుస్తోంది.

చీకటిని చీల్చుకుంటూ ఒక మెరుపుతీగ పరుగెత్తింది ఆకాశంలో. మరుక్షణం గాలి మరింత చల్లగా వీచింది. ఎగిరిపోతున్న పమిటి చెంగును వంటినిండా కప్పుకొని మరోచేత్తో 'కాట్' పట్టుకుని ముందు ఏముందో ఆలోచించకుండా అడుగులు వేస్తోంది వందన.

ఎంతో ధైర్యంతో ట్రయినింగ్ అయి మరెంతో సాహసంతో ఒంటరిగా పల్లెలలో ఎ. యన్. యం. గా 'వుద్యోగం చేయడానికి వచ్చిన వందన ఆత్మవిశ్వాసంతో సాగిస్తోంది వుద్యోగ నిర్వహణను.

"ఎవరా నడిచేది!?"

ఉన్నట్టుండి గుండె అదిరేలా వినిపించిందా గొంతు.


ఆకాశం వురిమినట్లయింది.

వందన అదిరిపడింది. చేతిలో వున్న 'కాట్' జారి పోబోతే గబుక్కున పట్టుకుంది. భయం, సిగ్గు, కోపం, వుక్రోషం, అసహ్యం, ఒక్కుమ్మడిగా దాడిచేశాయి. అయినా తమాయించుకుంది. మాట విననట్టే వేగంగా మరీ వేగంగా సాగించబోయింది నడక.

"ఏయ్! వులుకు, పలుకు లేదేం. ఎవరంట!"


ఆ కేక వందన చెవుల్లో శూలాల్లా గుచ్చుకున్నాయి. భయం వళ్ళంతా వణికించింది. మెరుపులు ఒకదాని


MOTORS SEI PUMPS



325-1978

ISI



★ Excellant Performance.

★ Low Current Consumption.

★ Long Life.

OUR RANGE OF PRODUCTS

★ Electric Motors, Single Phase 1/4 H.P. to 2 H. P. 3 Phase 1/2 H. P. to 20 H. P.

★ Centrifugal Pumps.

★ Domestic Pumps.

★ Monoblock Sets (3 H P. to 10 H. P.)

Manufacturers :-

SOUTHERN ENGINEERING INDUSTRIALS

442, Puliyakulam Road : : COIMBATORE-641 037.

Branches :-

30, THAMBUCHETTY STREET, MADRAS - 600 001.

88, ARUNACHALA ASARI STREET, SALEM - 1.

వెనుక ఒకటిగా వాడి దుర్మార్గానికి సహకరిస్తున్నట్లు చిరువెలుగులు అందించి తప్పుకుంటున్నాయి.

"ఏయ్! నిన్నే! ఆగు!"

మళ్ళా ఫురిమాడు ఆకాశంలా.

వందన ఆ గొంతు ఎవరిదై వుంటుందాన్న ఆలోచన సాగించింది. 'తను వచ్చి సంవత్సరం అయింది. ఎప్పుడూ యిటువంటి ప్రమాదం సంభవించలేదు. ఎంత రాత్రయినా పక్క పేటల్లోకి వెళ్ళి కాన్పులు చేయించితే ఎంతో ఆదరంగా యింటివద్ద దిగవిడిచి వెళ్ళే వాళ్ళు. అటువంటిదీ రోజు యిలాంటి అవాంతరం ఏర్పడింది తనకు. యీ గొంతు తను ఎవరిదో అని యీ స్థితిలో గుర్తుపట్టలేకపోతోంది' అనుకుంది.

వర్షపు జడి జివ్వుమనిపిస్తూ దూసుకుపోయింది.

"ఆగు నిన్నే! ఈ శివయ్య పిలుపంటే ఆగని ఆడది లేదీ పేటలో - ఆగు!"

మరింత దగ్గరగా బిగ్గరగా వినిపించిందా కేక.

వందన గతుక్కుమంది. ఏమిటి శివయ్యా! అసలే తాగుబోతు. "అనుకోగానే భయంతో కూడిన దుఃఖం పొంగిపొర్లింది. నడకను పరుగుగా మార్చింది.

వర్షపుజడితో తడిసిన యిసుకలో అడుగులు కూరుకుపోతున్నా బలంగా పరుగుపెట్టుతోంది వందన.

స్తబ్ధత చెందిన మనసుతో పరుగుతీస్తున్న వందన చటుక్కున ఆగిపోయింది. ఆకాశం బద్దలవుతున్నట్టుగా ఫురిమింది. ఆ ఘీంకార ధ్వని భరించలేక చెవులు మూసుకుంది.

దుర్మార్గుడికి అవకాశం కల్పిస్తున్నట్టుగా ఆకాశం విపరీతంగా మెరిసింది.

మరుక్షణం వందన శరీరంపై శివయ్య చెయ్యి బలంగా పడింది.

వందన నరాలు కుంచించుకుపోయాయి. అవమానంతో దుఃఖం పెల్లుబికింది. అయినా వాడి బారినుండి తప్పించుకుని "శివయ్యా! ఏమిటీ ప్రవర్తన. ఎవరనుకుంటున్నావు. నేను ఎ. యన్. యం. ని" అంది వణుకుతున్న కంఠంతో.

"ఇంకేం. భలే! కోరకుండా అవకాశం దొరికింది. ఈ శివయ్య శివతాండవమాడేస్తాడు. ఏటి! రా!", తాగిన తిమ్మిరిలో శివయ్య వాగుతున్నాడు.

TRADE MARK
Panju TEX
మన్నికకు, అహ్లాదానికి...
పంజు టెక్స్ వారి
* మాస్టర్ * ఫాంటెక్స్
ఫైన్ బనియన్లనే వాడండి.
ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు :—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.

వాడి మాటలు వినిపించుకోకుండానే వందన మళ్ళీ పరుగుతీయసాగింది.

చేరువలో శివాలయం మండపంలో లాంతరుంచి చినుకల్లోనే నీళ్ళు తోడుకుంటున్నారు కొందరు ఆడవాళ్ళు. వాళ్ళను చూసిన వందనకు ప్రాణం లేచివచ్చింది. రొప్పుతూ అక్కడికి చేరింది.

"ఏటి! ఎవరది! అమ్మో! ఎ. యన్నమ్మే! ఏటయింది" అక్కడున్న వాళ్ళు చుట్టూ చేరారు.

వందన భయంతో వణుకుతూ 'శివయ్యా' అనగలిగింది.

"ఆడే! ఆడికే పోయేకాలం వచ్చింది. నిప్పులాటి ఎ. యన్నమ్మమీద పడబోడానికి - ఆడి శిరసుపగల." ఎవరో శాపనార్థాలు పలికారు.

"పదండమ్మా ఆడు వచ్చినా వత్తాడు. తాగుబోతోడు" అంటూ లేవదీసి నడిపించారు చేరువలోనేవున్న డాబా యింటికి.

* * *

"ఏటాలోసిత్తున్నావు ఎ. యన్నమ్మా! ఏనాడూ లేనిది. పేటలో పురిటినొప్పులంటే వచ్చి వాలిపోయి చల్లగా కాన్పుచేసి నవ్వుతూ వుండేదానివి?" రాము అమ్మ ఆదోలా అడిగిన మాటతో ఫులిక్కిపడి తేరుకుంది వందన.

వందన ఆలోచన మారింది. తను ఎ. యన్. యం. గా యీ వూరు వచ్చింది. ఆనాటినుండి తనంటే పేటలో అందరికి మంచి అభిప్రాయం ఏర్పడింది. ఎంతో గౌరవంగా చూస్తూ వచ్చారు. తమవాళ్ళకు వచ్చే చిన్న చిన్న

సమస్యలను ఆదుకుంటూ వృత్తి ధర్మాన్ని సాగించుతూంది. ఆటువంటిది ఏదో పీడకలవంటి సంఘటనతో ద్వేషపూరితంగా మనసును మార్చుకుని వాళ్ళకు అన్యాయం చేయడం భావ్యం కాదు. తన ధర్మాన్ని విస్మరించి తన వృత్తికే అపఖ్యాతి తేవడం సమంజసం కాదు. తను వచ్చాక ఎందరికో కాన్పులు చేసింది. మరెందరికో పరిమితి సంతాన లాభాన్ని చెప్పి వాళ్ళను సంతృప్తి పరచింది. ఎటువంటి పరిస్థితుల్లోనైనా ఆదుకుంటుంది ఎ. యన్. యం. అన్న మంచిని సంపాదించుకుంది తనీ పేటలో. అటువంటిది తనకేదో అన్యాయం తలపెట్టాడన్న కోపంతో ఒక నిండు ప్రాణాన్ని పసి ప్రాణిని బలి తీసుకోడం పాపం, వృత్తికే కళంకం—అలా జరగకూడదు. చిన్ని బంగారంలాంటి పాపను వాళ్ళకు అందించగలగాలి. అందుకు తను ధర్మాన్ని మనసున్న మనిషిగా నిర్వర్తించాలి. వాళ్ళ నమ్మకాన్ని పోగొట్టకూడదు. అన్న ఆలోచన వేగంగా సాగిపోవడంతో గిరుక్కున ఇంట్లోకి వెళ్ళి మరుక్షణం 'కిట్' తీసుకుని తలుపు తాళంపెట్టి 'పదండి' అంటూ బయటకి అడుగు పెట్టింది వందన.

వెన్నెల పిండారబోసినట్టుంది.

పేటలో చివరిగావున్న గుడిసే శివయ్యది.

ముసలామెతో వందన లోపలికి వెళ్ళింది.

శివయ్య భార్య చిన్ని నులకమంచంమీద మెలికలు తిరిగిపోతూ కేకలు వేస్తోంది.

మంచం చుట్టూవున్న వాళ్ళంతా వందనకోసం ఎదురు చూస్తున్నట్టు 'రాండమ్మా! బిడ్డ నలిగిపోతాంది' అన్నారు ఆతృతగా.

వందన మరుక్షణంలోనే తన కర్తవ్య నిర్వహణలో నిమగ్నమయిపోయింది.

కొంతసేపు గడిచిన తర్వాత వందన గుడిసె బయటకు వచ్చి వూపిరి పీల్చుకుంటూ ఆకాశంలోకి చూసింది.


చందమామ ఆకాశంలో శరవేగంగా పయనిస్తున్నట్టు తోచింది.

గుడిసెలో వుక్కిరిబిక్కిరయిన శరీరం బయట వాతావరణంలోకి రాగానే తేలికబారినట్లయింది.

"ఎ. యన్నమ్మా! ఈ శివయ్యని క్షమించండమ్మా!" దీనాతిదీనంగా నిలువెత్తు మనిషి సగమయి వందన పాదాలవంక చూస్తుండిపోయాడు శివయ్య.

వందన క్షణం శివయ్య స్థితిని గమనించింది.

"ఎ. యన్నమ్మా! తాగిన తిమ్మిరిలో నోరు జారానమ్మా! పొరపాటయిపోయిందమ్మా! మా పేటకు మీరు దేవతలా ఆదుకుంటున్నారు. మీ కంత అన్యాయం తలపెట్టినా, ఈ రోజు నా యింటిదాన్ని ప్రాణాలతో నా కందించారు. నన్ను మన్నించానంటేగాని ఆ విషంలాంటి




మేము అతినూతనమైన యంత్రసాధనములను అమర్చి అతి సరసమగు, ఆత్యాకర్షణీయముగా, నేత్రానందకరమైన, జంకాళాలు మరియు బెడ్ షీట్లను తయారుచేస్తున్నాము. మహాశయులు మాకు చేయూతనిచ్చి అత్యధికముగా ఆర్డరు ఇవ్వవలెనని కోరుచున్నాము. మీ ఆర్డ
ను వెంటనే గమనించి సప్లై చేయుదుము.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

**Sivakumar Industrials**

BHAVANI - 638 301.

P. B. No. 38 Tel.: "JAMAKALAM"

Phone No.: 265

విషయం నా మనసులోంచి తొలగిపోదమ్మా!" శివయ్య కుప్పలా వందన పాదాలవద్ద కూలబడిపోయాడు. అతని కళ్ళు చెమర్చి వేడి కన్నీళ్ళు వందన పాదాలమీద బొటబొట పడ్డాయి.

వందన చకితురాలైపోయింది. పశ్చాత్తాపం ఎంతటి వాణ్ణయినా మారుస్తుంది. నాగరికత తెలిసిన వాళ్ళు తెలిసి తప్పుచేసినా సంఘంలో సాగిపోతున్నాయి. తాగిన మైకంలో వళ్ళు తెలియని స్థితిలో చేసిన తప్పు- అదంతా పీడకల అనుకున్న వందన "శివయ్యా! నా బాధ్యతను నేను నెరవేర్చాను. మగపిల్లవాడు కలిగాడు. యికనైనా నీ కుటుంబాన్ని పరిమితం చేసుకుంటే నీవు కోరుకునే స్వర్గం నీ కెప్పుడూ అందుబాటులో వుంటుంది. వెళ్ళి నీ భార్యని, బాబునూ చూచుకో —" అంటూ వందన 'కాట్' తీసుకుని కదిలింది.

"పదండమ్మా! యింటికాడదాక వస్తాను. ఆ సంచి యియ్యండి!" అన్న శివయ్య వందన చేతిలోని 'కాట్' అందుకోడానికి వంగాడు.

వందన శివయ్య ముఖంలోకి చూసింది వెన్నెల్లో.

శివయ్య ముఖంలోని నైర్మల్యం తొలగిపోయి నిర్మలంగా కనిపించింది.

"నమ్మండమ్మా! నేను బుద్ధిపూర్వకంగా దుర్మార్గం చేయలేదమ్మా!" విలవిల్లాడిపోయాడు శివయ్య.

అప్పటికే మిగతా వాళ్ళంతా గుడిశలోంచి బయటకు వచ్చారు.

"ఆ తల్లికి నీ జీవితాంతం వూడిగం చేసినా నీ ఋణం తీర్చుకోలేవురా" శివ. అంది రాములమ్మ.

వందన 'కాట్' శివయ్య చేతి కందించి, అందర్నీ చూసి, వస్తాను అంటూ నడిచింది.

శివయ్య 'కాట్' పట్టుకుని వెనుక అడుగులు వేశాడు.

"మనసున్న మా తల్లి!" రాములమ్మ కంఠంతో అందరూ కలిసి అన్న మాటలు నడుస్తున్న వందన చెవుల లీలగా చిరుగాలిగా సోకి తృప్తిని, ఆనందాన్ని కలిగించాయి. తన ధర్మాన్ని ఎప్పుడూ వీడనివారికి ఎక్కడా అపజయం లేదనుకుంది.

ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు
ఆధారపడునది
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో
లోధ్ర
★
గర్భపోషణకు, సుఖ ప్రసవమునకు
గర్భ రక్షక
★
వేవిళ్ళకు, మలబద్ధకమునకు
మాదీ ఫలరసాయనం
★
ప్రసవానంతరం బలమునకు, క్షీరవృద్ధికి
సౌభాగ్య శొంఠి
★
కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్,
మద్రాసు - 600 014.
ఏజెంట్లు :—
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజెన్సీస్)
విజయవాడ.